## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 28: మంచిర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్యకు మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీలో ఇస్తున్న వేతనాలతో సమానంగా ఇక్కడా వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గోగర్ల ఆశయ్య, ఉపాధ్యక్షుడు ఉప్పులేటి రామస్వామి, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి తిరుపతి, కోశాధికారి ఆవుల శ్రీనివాస్, సుందిళ్ల రాజ య్య, మోకనపల్లి శశిధర్, మధూకర్, లక్ష్మీనారాయణ, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, తిప్ప రవి పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట కోతుల పాలు



కర్రలతో పంట పొలాల వద్ద రైతుల ఇక్కట్లు

దండేపల్లి, అక్టోబర్ 28: చేతికొచ్చిన పత్తిపంట కోతుల పాలవుతుందని రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దండేపల్లి మండలంలోని కాసిపేట గ్రామంలో రైతుల పత్తిపంటలో కోతుల మందలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పత్తికాయలు తింటూ కొమ్మలను విరగ్గొడుతున్నాయి. పంట చేలల్లో రైతులు ఎలక్ట్రానిక్ పరికరాల శబ్దాలు చేస్తూ, బాంబులు పేల్చుతున్నారు. గులేర్లతో తరిమికొడుతున్నారు. అయినా వాటి సంఖ్య అధికంగా ఉండడంతో పంట నాశనమవుతోంది. అటవీ శాఖాధికారులు స్పందించి కోతుల బెడదను తప్పించాలని రైతులు కోరుతున్నారు. లేని యెడల పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

## కోతులు చిన్నారులపై దాడులు చేస్తున్నాయని వినతి

భీమారం, అక్టోబర్ 28 : కోతులు పిల్లలపై, విద్యార్థులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని భీమారం గ్రామానికి చెందిన పలువురు సోమవారం ప్రజావాణిలో సూపరింటెండెంట్ సంజీవ స్వామికి ఫిర్యాదు చేశారు. కోతుల నుంచి కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ, కుక్కలకు వింత రోగాలు వచ్చి ఇండ్లలో తిరుగుతున్నాయని వాటిని అరికట్టాలని కోరారు. గతంలో పలు మార్లు ఫిర్యాదు చేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో యువకులు రామల్ల రాజ్ కుమార్, పూసాల కిరణ్ శర్మ, గుడిమల్ల రవీందర్, పూల్లురి శ్రీహరి, కట్కూరి జీవన్ రెడ్డి, బరి బద్దల నరేశ్, బుర్ర అనిల్ గౌడ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

## కోలిండియా పోటీల్లో సత్తా చాటాలి

మందమర్రి, అక్టోబర్ 28: క్రీడాకారులు కోలిండియా పోటీల్లో సింగరేణి సత్తా చాటాలని సింగరేణి మందమర్రి ఏరియా కేకే డిస్పెన్సరీ ఇన్‌చార్జి నాగేశ్వర్ రావు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ సూచించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో 60వ వార్షిక క్రీడల్లో భాగంగా సోమవారం డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన నియర్ బై ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో విన్నర్‌గా మందమర్రి గ్రూప్, రన్నర్‌గా బెల్లంపల్లి గ్రూపులు నిలిచాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టోర్ సూపర్‌వైజర్ అశోక్, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు కంది శ్రీనివాస్, బాణయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ క్యాప్టెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.























